AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: sp.tg@ssssoindia.org

Cir.No.25/2023/SP/TS Date: 01-07-2023

# సమితి కార్యక్రమముల నిర్వహణ – సంస్థ పటిష్ఠత

(శ్రీవారి శతజయంతి వేడుకలలో బాగంగా సౌత్ జోన్ అధ్యక్షులు Prof.E.Mukundan గారి సూచనలు)

ఆత్మీయులైన జిల్లా / కార్య నిర్వాహక అధ్యక్షులకు,

సాయిరాం!

సౌత్ జోన్ పరిధిలోని అన్ని స్థాయిల్లోని సంస్థాగత బాధ్యులకు ఈ సర్క్యులర్ వర్తిస్తుంది. శ్రీవారి శతజయంతి వేడుకల వరకు నిర్వహించవలసిన కార్యక్రమాలు ఇప్పటి నుంచే మన వంతుగా ఆలోచించి, ప్రణాళికలు రూపొందించుకోవడమే దీని ఉద్దేశ్యము.

ప్రియమైన స్వామివారు ఎల్లవేళలా తన అనంతమైన ప్రేమను, కరుణను మనకు ప్రసాదించారు, ప్రసాదిస్తూనే ఉన్నారు. శ్రీవారి దివ్య పాదాలచెంత వినయపూర్వకముగా మనం ఏమి సమర్పించవచ్చో ఆలోచించాల్సిన సమయం ఇది. దయచేసి ఈ క్రింది సూచనలను అధ్యయనం చేయండి మరియు వీటి అమలులో స్వామి కృపతో మన వంతు కృషి చేద్దామని మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను.

## సమితి కన్వీనర్లకు

ప్రియమైన సోదరులారా,

శ్రీ సత్యసాయి సేవా సంస్థల పటిష్ఠత అనగా, సమితులలో మూడు విభాగముల కార్యక్రమములు సమగ్ర నిర్వహణ ద్వారా సంస్థను బలోపేతం చేయడమే ఏకైక మార్గం. మన సమితిని ఉత్తమమైన సమితిగా ఎలా తయారు చేయవచ్చును?

1) దయచేసి (DCP) డివోటీ కాంటాక్ట్ ప్రోగ్రాముకు ప్రాంతాల వారీగా, అవసరాన్ని బట్టి ఇంఛార్జీలను ఏర్పాటుచేసి, ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా, మరింత సమర్థవంతంగా నిర్వహించవలెను.

2) మన సమితి కేంద్రములు / మందిరములు పూర్తిగా భక్తులతో నిండిన యెడల స్వామివారు సంతోషించెదరు. ఎందుకనగా, స్వామివారు చెప్పినట్లు ఒక వ్యక్తిని భగవంతుడితో అనుసంధానం చేయడం ఒక గొప్ప సేవ.

3) ప్రస్తుతము సమితిలలో ఉన్న భక్తుల సంఖ్యకు మరియు రెగ్యులరుగా సమితి కార్యక్రమాలకు హాజరయ్యే వారి సంఖ్యకు చాలా వ్యత్యాసం కనిపిస్తున్నది. ఇది లేకుండా జాగ్రత్త వహించవలెను. సమితి క్రియాశీల కార్యకర్తలు క్రమం తప్పకుండా భక్తులను కలుసుకుని, సమితిలోని అన్ని కార్యక్రమాలకు వారు హాజరయ్యేలా ప్రోత్సహించవలెను.

4) మీ ప్రాంతంలో సమితి / సంస్థను ఎలా విస్తరించవలెను?

తమ తమ గృహములలో వారములో ఏదైనా ఒక రోజు భజన జరుపుకోవడానికి సిద్ధంగా ఉన్న క్రియాశీల సభ్యులు ఉంటారు. వీరిని ఆరుగురిని గుర్తించి, సమితి కన్వీనర్ వారిని తగు విధంగా ప్రోత్సహించడం ద్వారా, 2023లో ప్రతినెలా భక్తుల గృహములలో ఒక భజన కేంద్రాన్ని ప్రారంభించవచ్చు. ఈ కార్యక్రమాన్ని శతజయంతి ఉత్సవాల వరకు కొనసాగించవలెను. ఈ కార్యక్రమ నిర్వహణకు ఎలాంటి ఖర్చు లేదు, అంతేకాక ప్రతి వీధిలో భజన కేంద్రాలు ఉండాలనే శ్రీవారి ఆజ్ఞను నెరవేర్చినవారమౌతాం.

5) జిల్లా అధ్యక్షులకు అందించిన హ్యాండ్ బుక్కులో, ఒక సమితి పూర్తి స్థాయిలో నిర్వహించవలసిన కార్యకలాపాల జాబితా ఇవ్వబడినది. అట్టి కార్యకలాపాలను ఒక్కొక్కటిగా నిర్వహిస్తూ క్రమేణా సమితిని అన్ని కార్యక్రమాలు నిర్వహించునట్లు సమితిని పటిష్ఠము చేయవలెను. అప్పుడే సమితి ఒక సుస్థిరమైన సమితిగా మారుతుంది.

6) ప్రతి సమితి ఆహ్లాదంగా, ఆనందకరమైన వాతావరణములో విలసిల్లుతూ, సమితిలో చేయబోయే కార్యక్రమాలు కూడా సభ్యులు ఉత్సాహంగా చేపట్టినపుడు తద్వారా సమితి యొక్క వైభవము ప్రకటితమౌతందని స్వామివారు పదే పదే స్పష్టము చేసి యున్నారు. దీనిని సాధించడానికి ప్రతి సమితి తగు ప్రయత్నములు చేస్తుండవలెను.

7) ప్రియమైన సోదరులారా, ఇది ఒక సువర్ణావకాశం. "మన ప్రయత్నాలకు అనుగుణంగా ఫలితం ఉంటుంది" అని స్వామివారు చెప్పి యున్నారు. అలాగే కార్యక్రమముల నిర్వహణలో "భగవానుని అనుగ్రహం మన ప్రయత్నాలకు తగ్గట్టుగా ఉంటుంది" అన్న స్వామివారి వాక్కు మనమెప్పుడు గుర్తుపెట్టుకోవలెను.

పై అంశములను పూర్తిగా అధ్యయనము చేసి సమితులను సమగ్రమైన స్థాయిలో కార్యాచరణ దిశగా నడిపించడానికి మన వంతు కృషి చేద్దాం. ఈ పవిత్ర గురుపౌర్ణమి సందర్భంగా శ్రీవారి దివ్య చరణముల చెంత భక్తితో దీనిని సమర్పిస్తూ మీ ప్రయత్నములు సఫలీకృతము కావాలని కోరుకుంటున్నాను.

జిల్లా అధ్యక్షులకు

ప్రియమైన సోదరులారా,

దయచేసి ఈ సర్క్యులరులో పైన వివరించిన అంశాలను గమనించగలరు.

1) సంస్థ కార్యక్రమముల ప్రణాళిక, అమలు మరియు నిర్వహింపబడిన తీరును క్షుణ్ణముగా పూర్తి స్థాయిలో సమీక్షించడం జిల్లా అధ్యక్షుల బాధ్యత.
2) మన సోదర సమితి కన్వీనర్లకు జిల్లా అధ్యక్షులుగా మీరు ఎల్లప్పుడూ తోడ్పడుతూ ఉత్సాహ ప్రోత్సాహాలు అందిస్తూ ఉండవలెను.
3) సమితిలో సీనియర్ మరియు అంకితభావం కలిగిన సభ్యులను సమితి అభివృద్ధికి తగువిధంగా నియమించుకోవచ్చు.
4) ప్రతి సమితి / జిల్లాలో సమీక్షా సమావేశములు నిర్వహించుకోవడం చాలా ముఖ్యం. ఈ సమావేశములు సంస్థ ప్రగతికి ఎంతో దోహదం చేయును.
5) అన్ని కార్యక్రమాలకు కర్త, కర్మ, క్రియ స్వామివారు ఒక్కరే. కానీ ఎంతో ప్రేమతో, దయతో మనద్వారా ఈ కార్యక్రమాలను నిర్వహింప జేస్తున్నారనే స్పురణయే మన ఆధ్యాత్మిక ప్రగతికి ఎంతో దోహదపడును.
6) ప్రతి సమితి తాము ప్రస్తుతము నిర్వహించలేకపోతున్న కార్యక్రమాలను, ఒక్కొక్కటిగా మొదలుపెట్టి, వాటిని నిరంతరము నిర్వహించేలా చూడగలరు. అలాగే ప్రతి నెల కనీసం ఒక క్రొత్త భజన కేంద్రాన్ని పైన పేర్కొన్నట్లు భక్తుల ఇళ్ళల్లో ప్రారంభించేలా తగు చర్యలు తీసుకొనగలరు.

సౌత్ జోన్ పరిధిలో మొత్తము 1,312 సమితిలలో ప్రతినెలా పై విధంగా కొంత పురోగతి సాధించిన యెడల, అంతా కలిపినపుడు ఒక గొప్ప మంచి ఫలితం ఉంటుందనడములో ఎలాంటి సందేహం లేదు.

స్వామివారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో, అంకితభావం కలిగిన సోదర రాష్ట్ర అధ్యక్షుల మార్గదర్శకత్వంలో, జిల్లా అధ్యక్షులు, సమితి కన్వీనర్లు మరియు సాయి సోదర సోదరీమణులందరూ ఇంకా ఇంకా ఆనందకరమైన రీతిలో అత్యంత భక్తి శ్రద్ధలతో ఆదర్శవంతంగా సంస్థ అభివృద్ధికి పాటుపడాలని కోరుతున్నాను.

- స్వామివారికి ప్రార్థనలతో, ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలతో, సాయిసేవలో, ప్రొఫెసర్ ఇ.ముకుందన్, జోనల్ అధ్యక్షుడు.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

పి.వెంకట్రావ్